## ఆత్మ సంబంధమైన కట్టడపు రాయి నెం: 23

# శుద్ధీకరణము

## (Sanctifiction)

హెబ్రీ 10:10, "యేసు క్రీస్తు యొక్క శరీరము ఒక్కసారియే అర్పింపబడుటచేత ఆచిత్తమును బట్టి మనము పరిశుద్ధపరచబడియున్నాము".

యోహాను 17:17-19, "సత్యమందు వారిని ప్రతిష్టచేయుము. నీ వాక్యమే సత్యము. నీవు నన్ను లోకమునకు పంపిన ప్రకారము నేనును వారిని లోకమునకు పంపితిని. వారును సత్యమందు ప్రతిష్ట చేయబడునట్లు వారికొరకై నన్ను ప్రతిష్ట చేసికొనుచున్నాను."

ఏమిటది? దేవునికి పరిపూర్ణత కావాలి. నీ మారు మనస్సు ఆయనకు కావాలి. ఆయన పట్ల నీయదార్థతను ఆయన కోరుచున్నాడు. అయితే ఈరాత్రి ఆయన చూస్తుయున్నాడు. నీవు ఎంత పాపము చేసినప్పటికి ఫరవాలేదు, నీవు చిన్న పాపము చేసినా పెద్దపాపము చేసినా, నీవు ఇంకనూ పాపివైయున్నావు, మరియు దేవుని యొక్క సర్వ సమృద్ధియైన అర్పణ ద్వారా, అనగా యేసుక్రీస్తు ద్వారానే నీవు లోనికి రాగలవు, మరొక మార్గములేదు. ఆయన యందు నీవు ఎన్నటికినీ పరిపూర్ణుడనైయున్నావు. దానిని ఆలోచించుము.

అది నీవు ఏమియు చేయుటకాదు. అది నీవు క్రొత్తపుటలు త్రిప్పుటకాదు. అది నీవు ఒక క్రొత్త జీవితమును ప్రారంభించుటకాదు. అది నీతప్పును ఒప్పుకొనుట, మరియు నీకు దేవుని కృపయైయున్నది. అది నీకు పరిపూర్ణతను తెచ్చును, మరియు ఇప్పుడు నీవు యేసుక్రీస్తులో పరిపూర్ణుడవైయున్నావు.

నీవంటావు, "బ్రదర్ బ్రెన్ం, "నేను సిగిరెట్టు మానివేసినపుడు, నేను త్రాగుడు మానివేసినపుడు, నేను దీనిని తిన్నగా చేసినపుడు, నేను దానిని చేస్తాను." ఓ, అది ఎన్నడు. సరిగా చేయబడదు. నీవు ఎన్నడూ దానిని చేయలేవు. నీవు యున్న రీతిగానే ఎందుకు ఆయన యొద్దకు రాకూడదు? విశ్వాసము ద్వారా, ఆ ప్రవాహము నొద్దకు వెళ్ళుము. కారుచున్న గాయములు సరఫరా చేయును, అప్పుడు విమోచనా ప్రేమయే నీపాటగా యుంటుంది, నీవు చనిపోవు వరకు యుంటుంది.

ఎందుకు ప్రత్యామ్నాయయును తీసుకొంటావు? నీ సంఘములోనికి వెళ్ళాలని ఎందుకు ప్రయత్నిస్తావు? పొగత్రాగుట, అబద్దమాడుట మానివేసినందున ఎందుకులోనికి రావాలను కొంటున్నావు? పరిపూర్ణమార్గము ద్వారా రమ్ము. " ఒక్క అర్పణచేత ఈయన పరిశుద్ధపరచబడు. వారిని సదాకాలమునకు సంపూర్ణులునుగా చేసియున్నాడు". (హెబ్రీ 10:14)

నేను ఎందుకు శుద్దీకరించబడాలి? యేసు రక్తము యొక్క సన్నిధిలో నీ పాపములను ఒప్పుకొనుము మరియు ఆ రక్తము నుండి వచ్చు జీవము ఆరాధికునియొద్దకు తిరిగివచ్చి, లోకసంబంధమైన ఆశల నుండి అతనిని శుద్ధి చేయును. ఏలయనగా సర్వసమృద్ధియైన అర్పణ ద్వారా ఆయన మనలను శుద్ధిచేసియున్నాడు. ఒకే ఆత్మ ద్వారా, ఒకే శరీరములోనికి మనము బాప్తిస్మము పొంది యుఅన్నము (1 కొరింథీ 12:13). "కాబట్టి యిప్పుడు క్రీస్తుయేసునందున్న వారికి ఏ శిక్షావిధియులేదు, శరీరమును అనుసరింపక, ఆత్మను. అనుసరించువారు (రోమా 8:1), నీవు ఆత్మ ద్వారా నడవాలని ప్రయత్నిస్తున్నపుడు, ఇంకా శరీర వాంఛల కొరకు ఆశపడుచున్నట్లయితే, అరణ చాలినంతగా నీకు అన్వయించబడలేదు. కాని ఆరాధికుడు ఒకసారి పరిశుద్ధము చేయబడిన తరువాత పాపవాంఛ ఇక యుండదు.

అది కల్వరియైయున్నది. అది పుష్పములను అమ్మేస్థలముకాదు. లేక ఇది, అది చేసే స్థలము కాదు. అది దేవుడు మరియు మానవుడు సమాధానపడిన స్థలము. అది మనవావళికి శాంతిని మరియు పరిపూర్ణ భద్రతను తెచ్చిన స్థలమైయున్నది. ఈరాత్రి మీరు నాతో కల్వరి యుద్దకు వస్తారా, నా పాపియైన స్నేహితుడా, విశ్వాసము ద్వారా నీ సొంత ఆత్మకు రక్తమును అన్వయించుము, మరియు పరిశుద్ధాత్మ వచ్చి, తన గొప్ప అర్పణ ద్వారా నిన్ను శుద్ధిచేయనిమ్ము (2 థెస్స 2:13).

దేవుని సన్నిధిలో నన్ను నేను సంపూర్ణముగా చేసికొనుటకు నేను ఏదైనా చేయగలిగినచో, అప్పుడు క్రీస్తు నా కొరకు చనిపోవలసిన పనిలేదు. దేవుని సన్నిధిలో నీకు యోగ్యతను తెచ్చే ఒక్క యోగ్యమైనది ఏదైనా నీవు చేయగలిగినట్లైతే, అప్పుడు క్రీస్తు వ్యర్థముగా చనిపోయాడు. ధర్మశాస్త్రమును పాటించుటకాదు, న్యాయబద్ధమైన నీ సొంత ఊహలుకాదు, నీసొంత పరిశు ద్ధతకాదు, నీవు వేటినో మానివేయుట కాదు, అబద్దమును మానివేయటు, దొంగతనమును మానివేయుట, పొగాకు త్రాగుట మానివేయుట, సినిమాలకు వెళ్ళుట మానవేయటం, ఇంకనూ నీవు తప్పిపోయినవాడవే. ఏదియు దానిని చేయలేదు. ఏ ఒక్కటి కూడా నీకై నీవు చేయలేవు. కారణము నీవు ఒక పాపిగా శిక్ష క్రింద యున్నావు. మరియు నీలో నీకు ఏదారియు లేదు, లేక ఏ సిద్ధాంతము లేదు, లేక నీవు చేయగలుగునది ఏదియు లేదు, నీకై నీవు యోచించుకో, దేవుని సన్నిధిలో యోగ్యమైనది ఒక్కటియునీకులేదు, కారణము ఒక పాపిగా నీవు ప్రారంభమైనావు.

నీవు ఏమిచేసినప్పడికి, నీవు చేయలేదు, నీవు త్రాగుడు మానివేసినా, పొగత్రాగుట మానివేసినా, అబద్ధములు చెప్పుట మానివేసినా, సంఘమునకు వెళ్ళి అది చేయాలన ఇది చేయాలని ప్రయత్నించినా, నీవు ఇంకనూ శరీర సంబంధివే. అది కేవలము ధర్మశాస్త్రము దేనినీ పరిపూర్ణము చేయలేదు. కాని ఏది పరిపూర్ణముగా చేస్తుంది? క్రీస్తు, మహిమ, అబద్దమాడుట, దొంగతనము చేయుట, వ్యభిచరించుట, పొగాకునములుట,

ఇంకా ఎన్నో నేను మానివేసిననూ, ఇంకనూ నేను శరీర సంబంధినే. దేవుడు దానిని స్వీకరించలేదు. కారణము ప్రాయచిత్తమునకు మారుగా నేను ఆయనకు ఏమియు ఇవ్వలేను.

కాని నా చేతులను ధన్యుడైన ప్రభువైన యేసు తలపై యుంచి, "ప్రభువా, నేను మంచివాడను కాను, అని చెప్పిన క్షణమున, నీ సేవకునిగా నన్ను తీసుకొనగలవా? అప్పుడు దేవుడు నా పాపమును ముద్దుపెట్టి తీసివేయును, దేవుని సన్నిధిలో నేను సంపూర్ణముగా నిలబడతాను. అది నిజము. ఎందుకు? నా సొంత యోగ్యతపై నేను నిలబడుటలేదు, ఆయన యోగ్యతపై నేను నిలబడుచున్నాను, మరియు ఆయన తన శ్రమ ద్వారా తన రక్తము ద్వారా మనలను సంపూర్ణులుగా చేసియున్నాడు. (హెబ్రీ 10:14).

"ఏలయనగా ఒక్క అర్పణ చేత ఆయన మనలను సంపూర్ణులనుగా చేసియున్నాడు... (తరువాత ఉజ్జీవము వరకా? నేను ఏమి చెపుతాను?) ఒక్క అర్పణచేత సదాకాలమునకు వారిని పరిశుద్ధపరచియున్నాడు". (హెబ్రీ 6:1-2), మీకు అర్ధమైనదా?". సంపూర్ణుల మగుటకు సాగిపోదుము".

ఇప్పుడు, పరిశుద్ధత గుంపు ప్రజలగు మీరు అంటారు, "ఓ, అవు, మేము పరిశుద్ధతయందు నమ్మిక యుంచాము, హల్లెలూయ, మేము శుద్ధీకరణను నమ్ముతాము". అయితే నీవు నీసొంత దానిని తీసుకొనుచున్నావు. నీవు దానిని మనతావు, దానిని మానతావు, నీకు తెలుసా, నీవు తప్పక అది చేయకూడదు. క్రీస్తు తలుపు తెరుచువరకు, నీకు దానిని బ్రతికించు వరకు, మరియు నీవు పాపము చనిపోయిన స్థలమైనావు, నీఆశలు, అన్నీ వెళ్ళిపోయినవి. (హెబ్రీ 10:1-2). అప్పుడు ఆయన నీ స్వనీతిని తీసివేయును (రోమా 10:1-4). ఆయన తన్నుతాను నీలో స్థాపించుకొనును. (కొలస్సీ 2:6-7), నీతో యున్నది క్రీస్తు, దేవుని కుమారుడు, మహిమ నిరీక్షణమైయున్నాడు (కొలస్సీ 1:26-27).

నీవు పరిశుద్ధాత్మను పొందునంతవరకు, నీవు మార్పు చెంది యుండలేదు. (లూకా 22:31-32). అది నిజము. నీవు నమ్మియున్నావు.. పరిశుద్ధాత్మ నీతో మాట్లాడి యున్నాడు. మరియు బహిరంగముగా నీవు ఆయనకు ఒప్పుకొనియున్నావు. దయ్యము కూడా దీనినే కలిగియున్నది, "ఆయన దేవుని కుమారుడని నమ్ముచున్నావు". అలాగే దయ్యము నమ్మినది. అయితే నీవు ఆయన వైపు ముందుకు నడుచుచున్నావు. పేతురు పిలువబడి ప్రభువైన యేసుక్రీస్తునందలి విశ్వాసము ద్వారా నీతిమంతుడుగా తీర్చబడినపుడు... యోహాను 17:17లో వాక్యము ద్వారాయేసు వారిని శుద్ధీకరించియున్నాడు. ఏలయనగా వాక్యము సత్యమై యున్నది. మరియు ఆయన వాక్యమై యున్నారు. ఆదియందు వాక్యములను, వాక్యము దేవుని యొద్ద యుండెను. వాక్యము దేవుడై యుండెను. ఆ వాక్యము శరీరధారియై మన మధ్య నివశించెను. యోహాను 1:1-3,14. ఆయన వాక్యమైయున్నారు, కాబట్టి ఆయన వారిని శుద్ధీకరించియున్నారు. "తండ్రీ, (తనలోయున్న) స్వయముగా వారిమీద చేతులుంచాడు, నీవాక్యము

సత్యమైయున్నది”. స్త్రీ యొక్క గర్భములోని ఉనికి గూర్చి దగ్గరగా ఆయనతో మాట్లాడాడు. ఓ దేవుని వాక్యము ఆయనను ప్రత్యక్ష పర్చుట కంటే, మరొక ఇతర విధానములో ఆయన బయలు పర్చబడటం సంపూర్ణముగా అసాధ్యము. “నేను వారిని శుద్ధి చేయుచున్నాను”.

ఇప్పుడు, కృప యొక్క పరిపక్వతతో సంఘమునకు, మూడు మెట్లు యున్నవి. నీతీకరణము, శుద్ధీకరణము, పరిశుద్ధీకరణము, పరిశుద్ధాత్మ యొక్క బాప్తిస్మము, అదంతయూ – కలసి క్రొత్త జన్మ అవుతుంది. సహజమైన జన్మ దానికి మాదిరిగా యున్నట్లుగానే, ఒక స్త్రీ బిడ్డకు జన్మనిచ్చునపుడు, మొదటగా వచ్చునది నీరు, రక్తము, జీవము. బైబిలు 1 యోహాను 5:7–8 లో చెప్పినది, “పరలోకములో సాక్ష్యమిచ్చునది, తండ్రి, వాక్యము (అనగా కుమారుడైయున్నాడు), మరియు పరిశుద్ధాత్మ, ఈమూడును ఒక్కటే. భూమిమీద సాక్ష్యమిచ్చునది, నీరు, రక్తము, ఆత్మ– నీరు, రక్తము, ఆత్మ, ఈమూడును ఒక్కటిగా సమ్మతించుచున్నవి. ఇప్పుడు తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ ఒక్కటై యున్నాడు. కుమారుడు లేకుండా నీవు తండ్రిని కలిగి యుండలేవు. పరిశుద్ధాత్మను కలిగియుండకుండా కుమారుని కలిగియుందలేవు. అయితే శుద్ధీకరించబడకుండా, నీవు నీతీకరించబడవచ్చును. పరిశుద్ధాత్మతో నింపబడకుండా, నీవు శుద్ధీకరించబడవచ్చును. లేక రక్తము లేకుండా నీవు నీటిని కలిగియుండలేవు. ఆత్మకుండా రక్తమును కలిగియుండలేవు. ప్రకృతి క్రమములో మనము దానిని ఋజువు చేసియున్నాము.

ఆత్మీయ పరిధిలో కూడా అది ఆరీతిగానేయున్నది. అది నీరు: విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడుట, దేవుని యందు విశ్వాసముంచి, ఆయనను నీసొంత రక్షకుడిగా స్వీకరించంటం, మరియు బాప్తిస్మం పొందటం (యోహాను 1:12–13), అ?కా? 2:37– 41). రెండవది ఆత్మయొక్క శుద్ధీకరణము, దేవుడు లోక సంబంధమైన ప్రతి మూలపదార్ధములనుండి, మరియు లోక ఆశలనుండి నిన్ను శుద్ధిచేయుట, మరియు తరువాత పరిశుద్ధాత్మలోనికి వచ్చి నూతన జన్మను ఇచ్చి, శుద్ధీకరించబడిన ఆపాత్రను నింపును.

మరోమాటలో, ఒక మనిషి నీతీకరణము గుండా వస్తాడు, అతడు వెళ్ళి ఇలా అంటాడు. “నేను నమ్ముచున్నాను, కాబట్టి వాక్యమును భోదించగోరుచున్నాను.” అతడు బయటకు వెళ్ళి, ఇంకా పొగత్రాగుచూ బహుశ లోక సంబంధమైన దాని కొరకు ఆశిస్తున్నట్లైతే,” లేక సిగరెట్లు త్రాగుచున్నట్లైతే, లేక సంఘ మర్యాద ప్రకారము నా స్నేహితులతో కలసి కొంత బీరు త్రాగును, మరియు నా సంఘము కూడా త్రాగుచున్నది, అయితే అది సరిగ్గాలేదు. ప్రభువా, నన్ను శుద్ధిచేయుము”, తరువాత ప్రభువు అతనిని శుద్ధిచేయును. అతని నుండి శరీరనంతటిని తీసివేయును. అప్పుడు అతడు శుద్ధీకరించబడినపాత్ర, అప్పుడు దేవుడు అతనికి పరిశు ద్ధాత్మ బాప్తిస్మమును బహూకరించును. దానిని చేయుటకు, అతడు వున్న ఆగుంపులోనుండి బయటకు రావలసియున్నది (2 కొరింధీ 6:14–18). అక్కడే అతడు తన రంగులను చూపును,

తరువాత అతడు క్రిందికి పడిపోవును. అతడు క్రిందికి పడిపోయినప్పుడు అతడు ఏమి చేయును? అది ఒక అపవిత్రమైనదిగా, తిరిగి అతనిని అక్కడకు తీసుకొని వెళ్ళలేదని, అతనిని శుద్ధిచేసిన యేసు రక్తమును అతడు తన కాళ్ళతో త్రొక్కును. అప్పుడు అతడు తిరిగి రక్షించబడుట అసాధ్యము. అప్పుడు అది ఏమి చేస్తుంది? తీర్పునకు మరియు తీక్షణమైన ఆగ్రహమునకు ఎదురు చూచుటయే (హెబ్రీ 10:26-29).

ఇక్కడ ఇది ఎంత అందముగా యున్నదో గమనించండి. మొన్నటి దినమున దాని గూర్చి మేము మాట్లాడుచుంటిమి, ఇక్కడ, "నీతిమంతులుగా తీర్చబడినవారమై, విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడుట"... (రోమా 5:1-2). మంచిది, రెండవ స్థలము, కడుగబడిన తరువా (ఎఫెసీ 5:25-27), శుద్దీకరించబడిన తరువాత, మూడవదిగా పరిశు ద్ధాతో నింపబడుట. నీతీకరణము, శుద్దీకరణము, పరిశుద్ధాత్మ యొక్క బాప్తిస్మము. మీరు దానిని చూశారా? అతని వర్తమనాము. ఎలా వున్నది? వినుట ద్వారా నీతి మంతులుగా తీర్చబడుట, నీవు చేసిన శుద్దీకరణ, మరియు నీవు చేసిన దానికి ప్రతిగా, దానిని మెచ్చుకుంటూ, దేవుడు నిన్ను పరిశుద్ధాత్మతో ముద్రించి యున్నాడు. (ఎఫెసీ 1:13-14).

ఆరీతిగానే ఆయన నిన్ను తీసుకొని వెళ్ళును, నీతీకరణము ద్వారా శుద్దీకరణము ద్వారా, మరియు జీవమును పొందుటకు చనిపోవుట, ఏదో సంఘుశాఖకు లేక సిద్ధాంతమునకు కాదు, కాని నీ ఆత్మకు చనిపోవుట, అప్పుడు నీవు తిరిగి జన్మించగలవు. (యోహాను 12:24-25).

ఇక్కడ అది మనకు భోధించుచున్నది, మనలను మనము ఆయనకు లోపరిచినట్లైతే, మనలోని ప్రతి తలాంతును ఆయనవాడుకొనగలడు. మన మనస్సును ఆయన వాడుకొనును, మన కలలను, మన మొదటి మనస్సాక్షిని, మన అంతమనస్సాక్షిని, మన నాలుకను, మన పాటలను, మన కన్నులను ఆయన వాడుకొనును, మన సమస్తమును ఆయన వాడుకొనును, నీవు దేవునికి అప్పగించుకొన్నట్లైతే. ఆయన నీలో ప్రతిభాగమును ప్రతి బయటి ద్వారమును వాడుకొనును. ఆయన దానిని వాడుకొనును అది ఏమై యున్నప్పటికి ఫరవాలేదు, అది శుద్దీకరించబడి ఆయన పనికొరకు పిలువబడినట్లైతే, ఆయన దానిని వాడుకొనును.

నీవు మారు మనస్సు నిమిత్తము బాప్తిస్మము పొందావా? లేక పాప క్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందావా? దేవుని యందు నీ పాపములను ఒప్పుకొనుము వాటి నిమిత్తము ఆయన నిన్ను క్షమించును. నీవు క్షమించబడియున్నావని, చూపుటకు నీవు బాప్తిస్మము పొందియున్నావు. యేసుక్రీస్తు చనిపోయి ఉన్నాడని, నీస్థానము ఆయన తీసుకొని యున్నాడని, ఇప్పుడు నీవు ఆయన స్థానములో నిలబడియున్నావని నీవు ప్రజలముందు ఒప్పుకొనుచూ, యేసుక్రీస్తు నీకొరకు చనిపోయియున్నాడని, నీవు లోకమునకు చూపుచున్నావు. నీవు ఆయనవగునట్లు, ఆయన నీవగుచున్నాడు. అప్పుడు

శుద్ధీకరించు దేవుని యొక్క శక్తి, నీ జీవితములోని అలవాట్లన్నిటిని కడిగివేసినది. ఇదివరకు నీవు త్రాగేవాడవు, పొగ త్రాగేవాడవు, అబద్ధములు చెప్పావు. సరిగాని ఆకార్యములన్నియు, సమస్తమును చేశావు. తరువాత యేసుక్రీస్తు రక్తము యొక్క శుద్ధిచేయు శక్తి నీ జీవితములోనికి వచ్చును, అది వాటన్నిటిని నీ నుండి తీసివేయును. (రోమా 15:16). ఏదైనా తప్పు జరిగినట్లైతే, వెంటనే నీవంటావు. "ఒక్క నిమిషము ఆగండి, నన్ను క్షమించండి, ఆరీతిగా చెప్పాలని నేను అనుకోలేదు", చూశారా? దయ్యము అక్కడ ఒక వలను వుంచినది, కాని నీవు నిజమైన క్రైస్తవుడవైయున్నట్లైతే, నీవు వెనుకకు వచ్చుటకు కృపను కలిగియున్నావు, "నేను తప్పుచేశాను", అంటావు. అవును. అందుచేత..

ఇప్పుడు, నీవు తరువాత పొందేది, పరిశుద్ధాత్మ మరియు అగ్ని బాప్తిస్మము. (1 కొరింధీ 12:13, మత్తయి 3:11-12).

ఇది సంఘమునకు నా వర్తమానమైయున్నది. నీవు నిలబడియున్నావు, దేవుని వాక్యము మీద, దేవుని వాక్యముతో, ప్రతి ఆమెన్, ప్రతి పొల్లుతో, ప్రతి చుక్కుతో నీవు నిలబడియున్నావు. నీవు ఎక్కడ నిలబడియున్నావు? దేవుని వాక్యము మీద, దేవుని వాక్యముతో, ప్రతి ఆమెన్, ప్రతి పొల్లుతో, ప్రతి చుక్కతో నీవు నిలబడియున్నావు. నీవు ఎక్కడ నిలబడియున్నావు? నేను నీకు చెప్పుటకు ప్రయత్నము చేయుచున్నాను, ఆ తొక్కల నుండి నిన్ను బయటకు లాగుకో, మరియు ఇక్కడ గోధుమలలోనికి వచ్చి, సూర్యుని ముందు నీవు పరిపక్వము కాగలవు. కలిపి వచ్చుట నేను వింటాను. మొదటి స్థానములో నీవు ఎన్నడూ పాపము చేయనట్లుగా, సంపూర్ణముగా ఆయన సన్నిధిలో నీవు నీతిమంతుడువిగా తీర్చబడ్డావు. హల్లెలూయ దేవునికి కృతజ్ఞతలను ఇచ్చుట గూర్చి మాట్లాడుము. ఎంతో మంచిగా నేను భావించుచున్నాను. నేను ఎరిగియున్నదేనికంటేను. దాని కొరకే నేను ఎక్కువ దేవునికి కృతజ్ఞుడనైయున్నాను. నీవు స్వచ్ఛమైన, కన్యకయైన, పాపములేని దేవుని కుమారుని యొక్క వధువై యున్నావు. దేవుని ఆత్మ మూలముగా పుట్టిన ప్రతి స్త్రీ మరియు పురుషుడు, యేసుక్రీస్తు రక్తములో కడుగబడిన ప్రతివారు, మరియు దేవుని ప్రతి మాటను నమ్మువారు, మొదటి స్థానములో వారు ఎన్నడూ పాపము చేయనట్లుగా నిలబడియున్నారు. మీరు పరిపూర్ణులైయున్నారు. యేసుక్రీస్తు యొక్క రక్తము ద్వారా...

ఒక వ్యక్తి క్రీస్తును అంగీకరించినపుడు, ప్రతిదీ ఇంటి కప్పుమీద వున్నట్లున్నది. ప్రతిదీ, పక్షులు భిన్నముగా పాడినవి, ప్రతిఒక్కరూ మాధుర్యముగా ఉన్నారు. ఓ,మై, నీవు మొదటగా రక్షించబడినపుడు, ఎలా ప్రతిదీ సొగసుగా యున్నదో. తరువాత పరీక్షించు కాలము వచ్చినది, శిక్షించు కాలము, శుద్ధిచేయు కాలము, లోక కార్యముల నుండి నిన్ను నీవు శుద్ధిచేసుకొను కాలము వచ్చినది. "సులువుగా చిక్కుల పెట్టు ప్రతిభారమును ప్రక్కన పెట్టును". (హెబ్రీ 12:1-2) నీవు, ఒక మనిషి, తన పొగ త్రాగుటను ఆపాలి, త్రాడుగును ఆపాలి, ఈతకొట్టు కొలనుకు వెళ్ళుట ఆపాలి, రాత్రియంతయు ఆదు పేకాట

పార్టీలను ఆపాలి. అవన్నియు యేసు క్రీస్తు రక్తమునందలి విశ్వాసముద్వారా వాటన్నిటి నుండి నిన్ను నీవు శుద్ధిచేసుకోవాలి. (అ?కా? 26:18) నిన్ను నీవు శుద్ధిచేసుకో, స్త్రీలైన మీరు మీ జట్టును పెరగనివ్వండి. మీ బట్టలను పొదువు చేసుకోండి. ఇది వరకు ఉన్నదానికి భిన్నముగా ప్రవర్తించండి. శుద్ధిచేసుకొను కాలము. అనేకసార్లు వారు తిరుగబడి వెనుకకు వెళ్ళిపోతారు, సరే అలాగైతే దేవుని బిడ్డ కాదు. చూశారా? ఒక దేవుని బిడ్డ తిన్నగా కల్వరి వైపు చూస్తూ, అది తన మంచినకేనని ఎరుగును.

ఈ మనిషి పరిశుద్ధాత్మ బాప్తిస్మములోనికి వచ్చుటకు ముందు, ఈవ్యక్తి తప్పక శుద్ధిచేసికొను పనిని కలిగి యుండవలెను. అతడు తప్పక తన జీవిత కాలములో పరీక్షించబడు సమయమును కలిగియుండవలెను. మీరందరు దానిని కలిగియున్నవారు. ఈ పరీక్షించు కాలమును ఆయన కూడా కలిగియుండెను. "దేవుని యొద్దకు వచ్చు ప్రతి కుమారుడు, మొదటగా కొట్టబడాలి, దండించబడాలి. నీవు ఆ దండనకు నిలబడకపోతే, ఇప్పుడు మనము దేవుని పిల్లలము కాదని అది చూపుతుంది, మనము దుర్బీజులము, దేవుని పిల్లలము కాము," బైబిలు దానిని చెప్పినది (హెబ్రీ 12:4-11). కాని దండనను మనము తట్టుకోగలిగినట్లైతే, "దేవుని ప్రేమించువారికి సమస్తమును సమ కూడి మేలుకొరకే జరుగుచున్నవని", ఎరిగినట్లైతే, (రోమా 8:28), అప్పుడు మనము దేవుని యొక్క కుమారులము మరియు కుమార్తెలము, అప్పుడు మనము దేవుని యొక్క కుమారలము మరియు కుమార్తెలము, అప్పుడు ఆయన విమోచన దినము వరకు మనలను పరిశుద్ధాత్మతో ముద్రించును (ఎఫెసీ 4:30) చూశారా, అదే దండన, భారము, ఇప్పుడు దానిగుండా మనము వెళ్ళుచున్నాము.

అందుచేత ఏ ఇతర రక్తము ప్రజలను శుద్ధిచేయలేదు. (హెబ్రీ 13:12), నేను నిన్ను శుద్ధిచేయలేను, మరియు నీవు నన్ను శుద్ధిచేయలేవు, 'కారణము మన మిరువురము లైంగిక వాంఛ ద్వారా పుట్టియున్నాము. కాని యేసు లైగింక వాంఛ లేకుండా పుట్టియున్నాడు. అది నిజము అందుచేత ఆయన రక్తము శుద్ధిచేయునది. దేవుడు దిగివచ్చి, ఒక శరీరమును చేసుకొని, దానిలో నివశించి, దీనిని శుద్ధిచేయుటకు ఆరక్తమును చిందించియున్నాడు. అది పరిపూర్ణముగా పాపము యొక్క దోషారోపణను మరియు అవమానమును, వెళ్ళగొట్టును. (హెబ్రీ 10:5-14).

ఇప్పుడు, మొదటి మెట్టుదేవుని ఎదుట మారు మనస్సు, మరియు దాని తరువాత వెంబడించునది నీటి బాప్తిస్మము, "మారు మనస్సు పొంది యేసుక్రీస్తునామలో బాప్తిస్మము పొందుడి". (అ?కా? 2:37-41). చూశారా? నీటి బాప్తిస్మము వెంబడించును, ఆమారు మనస్సు నిజమైనదని అది చూపుచున్నది, లేక మన పాత పాపములను తుడిచివేయుట, ఇప్పుడు అది భవిష్యత్లోని పాపముతో చేయునది ఏమియులేదు (గలతీ 6:1,1 యోహాను 1:8-10, 1యోహాను 2:1-2), అది కేవలము తుడిచివేయును. "మారు మనస్సు పొంది యేసుక్రీస్తు నామములో బాప్తిస్మము పొందుడి". దేనికొరకు? పాప క్షమాపణ,

గత పాపమును తుడిచివేయుట, అయితే భవిష్యత్లోని పాపముతో దానికేమియులేదు. కేవలము నీపాపము నరికి వేయబడియున్నది. నీవు ఏమిచేశావో అది.

ఆదాము చేసిన దానికి నీవు పశ్చాత్తాపపడలేవు. నీవు దానిని ఎన్నడూ చేయలేదు, అది ఆదాము చేశాడు. నీవు చేసిన దానికి నీవు కేవలము పాపక్షమాపణ పొందియున్నావు.. ఇంకా ప్రాచీన స్వభావము అక్కడయున్నది. ఒక్క నిమిషము ఈబోర్డును తీసుకోనివ్వండి.

ఇక్కడ మానవ హృదయమున్నది. ఒక కళాకారుని నుండి నేను ఎంతో దూరముగా వున్నాను. చూశారా? ఇక్కడ మానవ హృదయమున్నది. ఇక్కడ మానవ హృదయమున్నది. ఇప్పుడు, ఒక పాము దానిలో యున్నది, అది పాపము. ఇక్కడ యున్న దానిలో పావురము యున్నది, అది పరిశుద్ధాత్మయైయున్నది (మత్తయి 3:16-17). ఇక్కడ అతనికి జీవమున్నది. సరే, అక్కడ అతనికి ద్వేషము, అసూయ, పగ యున్నది. అదే దానిని కారణమైయున్నది. ఇక్కడ యున్న వీడే దానికి కారణము. ఈవైపు అక్కడ, ప్రేమ, సంతోషము, ధీర్ఘ శాంతము అక్కడ అది చేయుచున్నది అదియే.

ఇప్పుడు నిన్ను అడిగినపుడు, నీ పాపములు క్షమించబడియున్నవా, నీవు ఇంతవరకు చేశావు. అది తీసివేయబడినది. కాని నీచేత దానిని చేయించునది ఇంకా అక్కడ యున్నవి. అదే పాత చెడుగు యొక్క వేరు. అది ఇంకనూ అక్కడయున్నది.

గమనించండి, రెండవదిగా శుద్ధీకరణము వచ్చును. అది మన మనస్సును పరిశు ద్ధత కొరకు సిద్ధపర్చును. సరైన దానిని ఆలోచించుట, తీసివేస్తున్నది. "శుద్ధీకరణము" అనగా వివిధమైన అర్ధములుగల గ్రీకు మాట, దాని భావము, "శుద్ధిచేయబడి సేవకొరకు ప్రత్యేకించబడినది". (సామెతలు 23:7, కీర్తనలు 51:10-12).

ఇప్పుడు గమనించండి, శుద్ధీకరణము, దానిలోని రెండవ భాగము, మనస్సును శుద్ధిచేయును. హృదయమును సరిగా యుంచును, హృదయము యొక్క మనస్సును పరిశు ద్ధత క్రమములో యుంచును.

ఒక మనిషి పాపము యెడల పశ్చాత్తాపబడి, ఇంకనూ దానిని గూర్చి ఆలోచన చేయుచుండును... బహుశ అతడు మర్యుడైన మనిషి. ప్రతి మర్యుడు ఒక స్త్రీని చూచినపుడు, అది ఇంకనూ అక్కడ యున్నది. బహుశ అతడు త్రాగుబోతుకావచ్చు. ప్రతిసారి అతడు దానిని వాసన చూసినప్పుడు, అది ఇంకనూ అక్కడ యున్నది. చూశారా? కాని అతడు శుద్ధీకరించబడినపుడు, అతనిలోనుండి ఆకోర్కెను అది శుద్ధి చేయును. చూశారా కాని అతడు శుద్ధీకరించబడినపుడు, అతనిలో నుండి ఆ కోర్కెను అది శు ద్ధిచేయును. చూశారా? అది దానిలోని కోర్కెను తీసివేయును. (హెబ్రీ 10:1-2), అతడు ఇంకనూ శోధించబడవచ్చును, కాని ఆయన దాని కోర్కెను తీసివేసెను. ఇంకనూ అతడు సరిగా లేదు. అప్పుడు పరిశు ద్ధాత్మతోను అగ్నితోను అతడు బాప్తిస్మము పొందినపుడు (మత్తయి 3:11), అతడు శుద్ధి చేయబడినాడు, కాల్చి వేయబడినాడు, శుభ్రము

చేయబడిననాడు, మరియు దేవుని సేవలోనికి ఉంచబడినాడు. శుద్ధీకరణము మాత్రమే అతనిని సేవకొరకు ప్రత్యేకపరుచును. పరిశుద్ధాత్మ అగ్ని మరియు పరిశుద్ధాత్మ బాప్తిస్మము ద్వారా దేవుడు మనలో నివశించును. మరియు దేవుని అగ్ని పాపము నుండి మన హృదయమును కడిగివేసి, పరిశుద్ధాత్మను లోపలయుంచును (అ?కా? 2:1-4, 4:31). అప్పుడు ఇది చేసిన అదే జీవమును మనము ఫలించుదుము, ఏలయనగా అది మనలో యున్నది.

ఆలోచించు, నీబట్టలు రక్తము కారుచున్న వాక్య జలము ద్వారా కడుగబడినవి. (ఎఫెసీ 5:25-27). వాక్యము రక్తమైనది. వాక్యము నీకొరకు రక్తమును కార్చినది. మరియు నీవు రక్తము కారుచున్న వాక్యములో కడుగబడియున్నావు (యోహాను 1:1-3, 14). వాక్యము రక్తము కార్చుచున్నది, దేవుని జీవము వాక్యములో యున్నది, మరియు వాక్యము నీకొరకు రక్తమును కార్చినది, అట్లు నీవు ఈవేశ్యలనుండి కడుగబడి, శుద్ధిచేయబడి, వాక్య జలము ద్వారా శుద్ధి చేయబడుట ద్వారా, అది నీ మనస్సును నీ హృదయమును ఆయన వాక్యము మీద నిలబడునట్లు చేసినది.

ప్రార్థనలో దేవుని ప్రవక్త:

ప్రభువా, నీ వాక్యపు వెలుగులో ప్రభువైన యేసుక్రీస్తు నామములో బాప్తిస్మము పొందని ప్రతి వ్యక్తి, అవకాశముందగానే, నీళ్ళ యొద్దకు త్వరగా వెళ్ళమని నేను ఆజ్ఞాపించుచున్నాను. పరిశుద్ధాత్మతో నింపబడని మీరు, ప్రభువైన యేసు క్రీస్తునామములో మీకు ఆజ్ఞాపించుచున్నాను. మీ మోకాళ్ళపైబడి, క్షుణ్ణముగా పరిశుద్ధాత్మ మిమ్మును శుచ్చిచేయువరకు, తన ప్రేమతో మంచితనముతో నింపబడు వరకు, చివరకు నీఆత్మ ఎంతో దేవుని సన్నిధిలో సంతుష్ట నొంది, నీకోర్కె అంతయూ ఆయనను సేవించిటయు, ఆయన కొరకు నడుచుటయు, నీజీవిత కాలమంతయూ ఆయనతో పనిచేయుటగా యుండువరకు, నీమోకాళ్ళపై నుండి లేవవద్దు.

2 కొరింథీ 7:1, "ప్రియులారా, మనకు ఈ వాగ్దానములు ఉన్నవి గనుక దేవుని భయముతో పరిశుద్ధతను సంపూర్తి చేసికొనుచూ శరీరమునకును ఆత్మకును కలిగిన సమస్త కల్మషముల నుండి మనలను పవిత్రులనుగా చేసికొందాము".

మా ప్రియమైన పరలోకపు తండ్రి, వేదిక నొద్దయున్న వారి పక్షమున మేము మా తలలు వంచియున్నాము. వారిలో ప్రతి ఒక్కరిమీద నీ కృపనిలిచియుండును గాక, తండ్రీ. ఇప్పుడు వారు ప్రభువా... నేను వారికొరకు దానిని చేయలేను. వారికై వారు దానిని చేయవలసియున్నది. ఏ మనిషి దానిని వారి కొరకు చేయలేదు. వారు మాత్రమే దానిని చేయవలసియున్నది. వారిలోని వారి ఆత్మలో వారు ఇట్లు చెప్పుదురుగాక, "ఓ దేవా, ఈకోపమును ఇక్కడ ఉంచుచున్నాను. నేను ఎన్నడూ మరలా దానిని తీసుకొనను. ఏది వచ్చినను, ఏది వెళ్ళినను లెక్కలేద. ఇప్పటి నుండి అది నా నుండి వెళ్ళిపోవునుగాక.

ఈనా నాలుక అనేకమైన వ్యర్థమైన మాటలతో సుళువుగా నిలబడుతుంది, ప్రభువా, నేను వాటిని ఇక్కడ ఉంచుచున్నాను. నేను ఎన్నడూ మరలా దానిని తీసుకొనను. నా నాలుకను శుద్ధి చేయుము, ప్రభువా, 'నేను అపవిత్రమైన పెదవులు కలవాడను, నాకు శ్రమ', అని యెషయూ చెప్పినపుడు, అతని యొద్దకు దూతలు వచ్చిన అనుభూతిని నాకు ఇమ్ము. దూత వచ్చి, నిప్పులు తీసుకొని, బలిపీటము యొద్దకు వెళ్ళి, నిప్పు కొరివెలను తీసుకొని అతని పెదవుల మీద ఉంచి, అతనిని శుద్ధిచేసిను", దేవా, ఈ ఉదయమున తప్పుగా బేధమును చల్లుచున్న ప్రతి మాట్లాడు వ్యక్తిని శుద్ధి చేయుము, ప్రభువా, దయచేయుము.

ఉజ్జీవపు మంటలు చల్లారిపోవుట చూస్తూ యుండగా, వాక్యమనె కట్టపై మమ్మును మేము విసురుకొందుము గాక, అది క్రొత్త అగ్నిని రేపుతుంది, అప్పుడు మా హృదయములు నిండైన ఆసక్తితో వుంటాయి. మమ్ములను శుద్ధి చేయుము, ప్రభువా, నీ ప్రశస్తమైన వాక్యము ద్వారా, నీరక్తము ద్వారా నీకృప ద్వారా శుద్ధి చేయుమని నిన్ను బ్రతిమాలుచున్నాను. మరియు స్తుతి మహిమలు అన్నియూ నీకే, మా హృదయములోని పక్షపాతమునంతా తీసివేయము. ఓ దేవా, మమ్మును శుద్ధిచేయుము. మాకు శుద్ధ హృదయములు దయచేయము. శుద్ధమైన చేతులు, శుద్ధమైన మనుషులు దయచేయుము. శుద్ధమైన చేతులు, శుద్ధమైన మనసులు దయచేయము. అట్లు మేము పరిశుద్ధస్థలములోనికి రాత్రి రాత్రి వచ్చి, ఆనందించుచూ, నీ ఆత్మతో నింపబడుదుముగాక. యేసు నామములో, ఆయనకొరకు దీనిని అడుగుచున్నాను. ఆమెన్.

*=వటవతీవఅఎవం:*


1. పరిపూర్ణత. పేరా 77-83, 30
2. హెబ్రీ 7వ తము. %ఖుతీఖు% పేరా 366
3. హెస్రీ 5-6. అ. పేరా 128
4. పరిశుద్ధాత్మ ఎందుకొరకు ఇయ్యబడెను. పేరా 54,85
5. విత్తనం తొక్కతో వారసురాలు కాదు. పేరా 49-50
6. ప్రశ్న జవాబులు (61-1051%వీ%) పేరా 79
7. ప్రకటన 4వ అ?ము భాగం 3 (కృపా సింహాసనం) పేరా 211
8. దేవుని వరములు ఎల్లపుడు వాటి స్థానములు గైకొనును. పేరా 41
9. జరుగనై ఉన్న సంగతులు 63-64 పేరాలు
10. ఒత్తిడిని వదలుట, పేరా 124

11. అదృశ్య ఐక్యత పేజీ 37–38

12. బండ నుండి నిత్యమూ ఊరెడ్డి నీరు. పేరా 67–68

13. భవిష్యత్ గృహం. పేజి 15–17

14. ప్రసవ నొప్పులు, పేజి 8

15. రెండవ ముద్ర. ముద్రల గ్రంథం. పేజి 226

16. లాలన చేయు ఆత్మలు. పేరా 147.

17. పరిశుద్ధాత్మ అనగా ఏమి? పేరా 17